



# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం, ఫిబ్రవరి 18, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-





## బడులకు 5 స్టార్ రేటింగ్: లోకేశ్

- వెయ్యి కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం
- వైసీపీ తెచ్చిన జీవో 117తో పిల్లలు బడికి దూరం
- కూటమి ప్రభుత్వం వచ్చాక రద్దు చేశాం
- 'వన్ క్లాస్-వన్ టీచర్' విధానం 33 శాతానికి పెంచాం: మంత్రి లోకేశ్
- 'నాడు-నేడు'లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలి: గౌతు శిరీష

రాష్ట్రంలోని ప్రభుత్వ పాఠశాలలన్నింటినీ 5స్టార్ రేటింగ్‌లోకి తెస్తామని, రూ.వెయ్యి కోట్లతో మౌలిక సదుపాయాలు కల్పిస్తామని విద్యా శాఖ మంత్రి నారా లోకేశ్ చెప్పారు. అసెంబ్లీ ప్రశ్నోత్తరాల సమయంలో మంగళవారం 'నాడు-నేడు కార్యక్రమంలో భాగంగా పాఠశాలల ఆధునీకరణలో అనేక అవకతవకలు చోటుచేసుకున్నాయని, ఆ పనులకు సకాలంలో బిల్లులు చెల్లించిన విషయం వాస్తవమేనా?' అని పలాస ఎమ్మెల్యే గౌతు శిరీష అడిగిన ప్రశ్నకు మంత్రి బదులిచ్చారు. గత ప్రభుత్వం నాడు-నేడు కార్యక్రమం చేపట్టిన తర్వాత కూడా 233 పాఠశాలల్ని మూసివేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. గత ప్రభుత్వం తెచ్చిన జీవో 117 వల్ల పేద పిల్లలు ప్రభుత్వ పాఠశాలలకు దూరమయ్యారని, కూటమి ప్రభుత్వం వచ్చాక ఆ జీవో రద్దు చేశామని తెలిపారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు ఎస్ఎంసీ అకౌంట్‌లో రూ.200 కోట్లు ఉన్నాయని, ఈ ఏడాది బడ్జెట్‌లో రూ.800 కోట్లు అదనంగా కేటాయించామన్నారు. ఈ రెండూ కలిపి వచ్చే ఏడాది ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాల కల్పనకు రూ.1000 కోట్లు ఖర్చు చేసే అవకాశం వచ్చిందన్నారు. మరోవైపు పాఠశాలల విద్యాభివృద్ధిలో 'వన్ క్లాస్- వన్ టీచర్' విధానం చాలా కీలకమైందన్నారు. గతంలో 3 శాతం పాఠశాలల్లోనే ఈ విధానం ఉంటే.. ఇప్పుడు 33 శాతానికి పెంచామన్నారు. దీనిద్వారా మెరుగైన ఫలితాలు

- మిగతా 2వ పేజీలో

# ఈ నెల 23న కేబినెట్ భేటీ..

## రిజర్వేషన్లు పెరగాలన్నా గణన జరగాల్సిందే



- నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు తెలంగాణ కేబినెట్ సమావేశం
- అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణపై చర్చించనున్న కేబినెట్
- శాఖలవారీగా బడ్జెట్ కేటాయింపులు
- కొత్త పథకాల అమలుపై నిర్ణయం తీసుకునే ఛాన్స్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తున్న 2026-27 వార్షిక బడ్జెట్ రూపకల్పన ప్రక్రియ తుది దశకు చేరుకుంది. ఈ నేపథ్యంలో, ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 23న మధ్యాహ్నం 3 గంటలకు సచివాలయంలో రాష్ట్ర మంత్రివర్గ సమావేశం జరగనుంది. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల నిర్వహణ, నిధుల కేటాయింపులు, కొత్త పథకాల అమలుపై ఈ భేటీలో ప్రభుత్వం కీలక నిర్ణయాలు తీసుకోనుంది. ఈ కేబినెట్ సమావేశంలో ప్రధానంగా ఫిబ్రవరి 26 నుండి ప్రారంభం కానున్నట్లు సమాచారం ఉన్న అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల షెడ్యూల్‌ను ఖరారు చేయనున్నారు. సుమారు 10 నుండి 15 రోజుల పాటు ఈ సమావేశాలను నిర్వహించాలని ప్రభుత్వం భావిస్తోంది. అంతేకాకుండా.. వివిధ ప్రభుత్వ శాఖల వారీగా నిధుల కేటాయింపులు, ముఖ్యంగా సాగునీటి

- మిగతా 2వ పేజీలో



## 3 గంటల్లో ముగిసిన ఇరాన్, అమెరికా చర్చలు

- జెనీవాలోని ఒమన్ రాయబారి ఇంట్లో పరోక్ష అణు చర్చలు
- చర్చల వేళ హార్మూజ్ జలసంధిని మూసేసిన ఇరాన్

2లో



## మోహన్‌బాబుకు హైకోర్టులో చుక్కెదురు

- కిడ్నాప్ కేసులో అరెస్ట్ నుంచి రక్షణకు నిరాకరణ
- క్వాష్ పిటిషన్ పై విచారణ మార్చి 3కు వాయిదా



# ద్వైపాక్షిక బంధం... గ్లోబల్ స్థాయికి!

- భారత్, ఫ్రాన్స్ నిర్ణయం
- మాక్రాన్‌మోదీ కీలక చర్చలు
- 21 ఒప్పందాలపై సంతకాలు

ముంబై: భారత్, ఫ్రాన్స్ సంబంధాల్లో నూతన శకానికి తెర లేచింది. అంతర్జాతీయంగా తీవ్ర అస్థిర పరిస్థితుల నేపథ్యంలో ద్వైపాక్షిక బంధాన్ని మరింత బలోపేతం చేసుకోవాలని ఇరు దేశాలు నిర్ణయించాయి. వాటిని 'ప్రత్యేక ప్రపంచ స్థాయి వ్యూహాత్మక భాగస్వామ్యం'గా తీర్చిదిద్దుకోవాలని నిశ్చయించాయి. ఫ్రాన్స్ అధ్యక్షుడు ఎమ్మాన్యుయేల్ మాక్రాన్, ప్రధాని నరేంద్ర మోదీ నడుమ జరిగిన చర్చల్లో ఈ మేరకు కీలక ఒప్పందం కుదిరింది. రక్షణ, వర్తకం మొదలుకుని అరుదైన ఖనిజాల దాకా అన్ని రంగాల్లోనూ పరస్పర సహకారాన్ని మరింతగా పెంపొందించుకోవాలని నేతలు నిర్ణయించారు. ఈ దిశగా రక్షణ, అత్యంత అధునాతన టెక్నాలజీ, సంప్రదాయేతర ఇంధన వనరులు, ఆరోగ్యం తదితరాలకు సంబంధించి ఇరు దేశాల నడుమ 21 కీలక ఒప్పందాలు కుదిరాయి. భారత్ ఎలక్ట్రానిక్స్

2లో

## ఎయిర్‌లైన్స్ దోపిడీపై రాఘవ్ చద్దా ఫైర్..



2లో

- పార్లమెంటులో ఎయిర్‌లైన్స్ విధానాలపై రాఘవ్ చద్దా ప్రశ్న
- అదనపు లగేజ్ ఫీజులపై ద్వంద్వ వైఖరి ఆరోపణ
- విమానాల ఆలస్యంపై ప్రయాణీకులకు న్యాయం ఎక్కడ?
- కఠిన నిబంధనల కోసం ఎంపీ డిమాండ్

## శ్రీవారి సొమ్ము దోపిడీకి ఇందాపూర్ ముసుగు



- మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మండిపాటు
- ఆ డెయిరీ పేరుతో హెరిటేజ్‌కు దోచి పెట్టేందుకు కుట్ర
- టీటీడీ నెయ్యి కాంట్రాక్ట్ దక్కించుకునే కుతంత్రం




## నివసిస్తున్న చోటే ఇళ్లు

- నిరుపేదల కోసం ఇందిరమ్మ పథకం కింద భారీ భవన సముదాయాలు
- ఉపాధి పొందుతున్న ప్రాంతంలోనే నిర్మించి ఇవ్వాలని సర్కారు నిర్ణయం
- బస్తీ ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లక పోవడమే కారణం
- 'క్యూర్'ప్రాంతంపై మంత్రుల సమీక్ష

హైదరాబాద్: బస్తీలు, మురికివాడల్లో ఇరుకు గదుల్లో జీవనం సాగిస్తున్న నిరుపేదలకు అదే ప్రాంతంలో భారీ భవన సముదాయాలు నిర్మించి ఇళ్లను కేటాయించాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇందిరమ్మ పథకం కిందనే ఆ ఇళ్లను నిర్మిస్తారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇదే తరహాలో డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల పథకం కింద భారీ ఎత్తున నగరంలో గృహ సముదాయాలు

## 4 వారాల్లో లొంగిపోవాల్సిందే.. సిద్ధార్థ్ రెడ్డి అప్పీల్ కొట్టివేత

- నటి ప్రత్యూష మృతి కేసులో సుప్రీంకోర్టు తీర్పు
- గొంతు నులిమి చంపలేదని, అత్యాచారం జరగలేదని స్పష్టీకరణ
- కానీ.. 'మ్యూచువల్ సూసైడ్ ప్యాక్ట్'లో బతికిన వాడిదే బాధ్యతని వెల్లడి
- పోస్టుమార్టం చేసిన డా. మునిస్వామి తీరుపై సుప్రీంకోర్టు ఆగ్రహం



2లో

# మీర్‌పేటలో కేసీఆర్ జన్మదినోత్సవం సందర్భంగా అన్నదానం

**వెయ్యి మందికి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించిన మాజీ కార్పొరేటర్ ఏనుగుల అనిల్ యాదవ్**






బాలాపూర్, వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాష్ట్ర మొట్టమొదటి మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినం సందర్భంగా మాజీ మంత్రి ప్రస్తుత మహేశ్వరం ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డి ఆదేశానుసారం అన్నదాన కార్యక్రమాన్ని జిహెచ్ఎంసి 60వ డివిజన్ మీర్ పేట్ లో మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. దాదాపు 1000 మందికి అన్నదానం కార్యక్రమాన్ని నిర్వహించగా, ఈ కార్యక్రమంలో బీ ఆర్ ఎస్ పార్టీ మాజీ ఎంపీటీసీ ఎనుగుల అనిత అనిల్ యాదవ్, మాజీ కార్పోరేటర్లు దోమలపల్లి ధనలక్ష్మి రాజ్ కుమార్, మాదరి సురేఖ రమేశ్, బుచ్చిరెడ్డి రజిని రవిందర్ రెడ్డి, గడ్డమీది రేఖ లక్ష్మన్ ముదిరాజ్, తెరటిపల్లి శ్రీనివాస్ గుప్తా, మాజీ టెంపుల్ డైరెక్టర్లు మేకల యాదగిరి, బోమ్మర బోయిన యాదగిరి ముదిరాజ్, సుర్విలత శేకర్ గౌడ్, జ్ఞానేశ్వర్ చారి, నాయకులు పుప్పాల రామకృష్ణ , కర్రె వెంకటేష్ కుర్మ , సత్యం, దుంపల ప్రభాకర్, సుదర్శన్ రెడ్డి, రత్నం, యాదగిరి రెడ్డి, గణేష్, ఉద్యమ కారులు, క్రీయాశీల సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.





## శివ స్వాములను సన్మానించిన ఏనుగుల అనిల్‌యాదవ్

బాలాపూర్, వార్తమిర్రర్ : జిల్లెలగూడ కమల నెహ్రూ నగర్ కాలని శ్రీముత్యలమ్మ , శ్రీఆంజనేయ స్వామి దేవాలయంలో శంకర్ గురుస్వామి ఆధ్వర్యంలో జరిగిన శివదీక్ష స్వాముల జ్యోతిర్ముడి పూజా కార్యక్రమం లో మీర్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ కార్పొరేటర్ ఎనుగుల అనిల్ కుమార్ యాదవ్ హాజరై శివస్వాములను శాలువాలతో సన్మానించి మెమొంటోలను అందజేశారు. ఈకార్యక్రమంలో శ్రీ ముత్యాలమ్మ దేవాలయం చైర్మన్ బొమ్మ కంటి దయానంద్ ముదిరాజ్, శ్రీ మత్స్య వెంకటేశ్వర స్వామి దేవాలయం మాజీ ధర్మకర్త (డైరెక్టర్) బొమ్మరబోయిన యాదగిరి ముదిరాజ్ గురుస్వామి, మెరుగు ముత్తయ్య, మహేష్ గురు స్వామి, వెంకటేష్ ముదిరాజ్, భీమరాజు బిక్షపతి,గంట రామకృష్ణ, సాయం శ్రీకాంత్, భూతరాజు చందు, శివదీక్షా స్వాములు పాల్గొన్నారు.

# పేదరికం కష్టాలు ఒకవైపు... మరోవైపు ఆర్థిక ఇబ్బందులు!

**అయినా జీ మెయిన్స్ 2026 లో ర్యాంక్ సాధించిన సంస్థాన్ యువకుడు మహమ్మద్ అసద్ షరీఫ్ ఘనంగా సన్మానించిన ప్రభుత్వ జూనియర్ కాలేజీ అధ్యాపక బృందం**





సంస్థాన్ నారాయణపురం, వార్త మిర్రర్ : ఒకవైపు పేదరికం... పేదరికం వల్ల ఆర్థిక కష్టాలు... అయినా ఆ యువకుడు చదువు పట్ల తనకున్న మక్కువతో పోటీ పరీక్షల్లో మెరుగైన ఫలితాన్ని సాధించి అందరినీ ఆశ్చర్యపరిచాడు. పేదరికం చదువుకు ఏ మాత్రం అడ్డంకి కాదని సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రానికి చెందిన మహమ్మద్ అసద్ షరీఫ్ నిరూపించాడు. నిపుణులైన అధ్యాపకుల పర్యవేక్షణలో కోచింగ్ తీసుకున్న కూడా లభించని ర్యాంకు, ఏమాత్రం కోచింగ్ లేకుండా ప్రభుత్వ కాలేజీలో చదువుతోన్న యువకుడికి సాధించడం పట్ల సంస్థాన్ నారాయణపురంలో సర్వత్రా హర్షాతిరేఖం వ్యక్తం అవుతుంది. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కాలేజీల ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న విద్యార్థి మహమ్మద్ అసద్ షరీఫ్ కు జీజుజు పీూ×చీూ సేసన్1 ఫలితాలలో 96.91స్కోర్ సాధించి, అందరి మన్నలను పొందాడు. ఎలాంటి కోచింగ్ లేకుండానే పోటీ పరీక్షలో మంచి స్కోర్ చేసిన మహమ్మద్ అసద్ కు అదేవిదంగా అతని తల్లిదండ్రులు మహమ్మద్ నహీమా షరీఫ్, ఆశ్రఫ్ ఉన్నిసా బేగం లను కాలేజి తరుపున సన్మానం చేసి స్వీట్ తినిపించారు. చదువుకు పేదరికం అడ్డుకాదని అసద్ నిరూపించాడని అధ్యాపక బృందం కొనియాడారు. ఇంటర్ ఫస్ట్ ఇయర్లో 447మార్కులతో మండల టాప్ ర్యాంకర్ గా నిలిచిన అసద్ షరీఫ్ కు మంచి భవిష్యత్ ఉందని , ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆశీర్వాదించారు. చదువు పై శ్రద్ధపెట్టి మంచి స్కోర్ సాధించి నందుకు అనందంగా ఉందని తల్లిదండ్రులు తెలిపారు.



## కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా మొక్కను నాటిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దంపతులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కెసిఆర్ పుట్టినరోజు సందర్భంగా తన నివాసంలో మొక్కలు నాటిన మాజీ ఎమ్మెల్సీ కర్నే ప్రభాకర్ దంపతులు ఈ సందర్భంగా మాట్లాడుతూ మన నాయకుల పుట్టినరోజు కానీ మన కుటుంబ సభ్యుల పుట్టినరోజు కానీ మనం నీసం ఒక మొక్కను నాటి, దానిని సంరక్షించే బాధ్యత తీసుకోవడం పర్యావరణ పరిరక్షణకు, వ్యక్తిగత ఎదుగుదలకు ఎంతో మంచిది అని అన్నారు. ఇది ఒక జ్ఞాపకంగా మిగిలిపోవడమే కాకుండా ప్రకృతికి హితపు చేకూరుస్తుందని ప్రతి వ్యక్తి ఒక పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం అలవాటుగా చేసుకోవాలని కర్నే ప్రభాకర్ సూచించారు

# తాజ్‌పూర్ గ్రామంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**ప్రాథమిక పాఠశాల అంగడి వాడి కేంద్రంలో విద్యార్థులకు పండ్ల పంపిణీ**






యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : భువనగిరి మండలం తాజ్ పూర్ గ్రామంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, కెసిఆర్ పుట్టినరోజు వేడుకలని తాజ్ పూర్ గ్రామ సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు గ్రామ ప్రజల సమక్షంలో కేక్ కట్ చేసి కేసిఆర్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ ర్యాకల సంతోష- శ్రీనివాస్ మాట్లాడుతూ కెసిఆర్ తెలంగాణ సాధించి, ఈ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసిన గొప్ప నాయకుడు కేసీఆర్ అని కొనియాడారు, మహిళల కోసం ఎన్నో సంక్షేమ పథకాలను రూపొందించిన గొప్ప నాయకుడని అన్నారు. అనంతరం ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు అంగన్వాడి విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టారు, ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, గ్రామ పంచాయతీ పాలకవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు



## తెలంగాణ రాష్ట్ర సాధకుడు రాష్ట్రాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేసిన మహానేత కేసిఆర్ ::: బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. రాష్ట్ర ప్రజల కరెంట్, నీళ్ల గోస తీర్చిన మహానాయకుడు అని బిఆర్ఎస్ జిల్లా నాయకులు డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ కొనియాడారు. వృద్ధులకు ఆసరా పింఛన్లు, పేదింటి ఆడబిడ్డ పెండ్లి కోసం కల్యాణలక్ష్మి/షాదీముబారక్ పథకల అందజేతతో పాటు గురుకులాలను అద్భుతంగా తీర్చిదిద్దారని గుర్తుచేశారు. సాగు, తాగునీటి ఇబ్బందులు తీర్చిన గొప్ప నాయకుడని చెప్పారు. తాజ్ పూర్ గ్రామంలో కేసీఆర్ జన్మదిన సందర్భాన్ని పురస్కరించుకొని కేక్ కట్ చేసి,కేసీఆర్ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు, పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు

# కృష్ణగోపాల్ సేవా సమితి ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ

**అన్నదానంలో 600కు పైగా పాల్గొన్న ప్రజలు- సంతోషం వ్యక్తం చేసిన సేవా సమితి సభ్యులు**

**అన్నదానం కోటి గోవుల దానంతో సమానమైన పుణ్య ఫలాన్ని ఇస్తుంది -- కపిల్ కుమార్ అగర్వాల్**








వనస్థలిపురం వార్త మిర్రర్ ప్రతినిధి : కృష్ణ గోపాల్ సేవా సమితి తరపున, అమావాస్య సందర్భంగా, వనస్థలిపురం సమీపంలోని పల్లవి గార్డెన్ సమీపంలో నిత్య అన్నప్రసాద కార్యక్రమం నిర్వహించబడింది, దీనిలో సుమారు 600 మంది కడుపునిండా భోజనం చేశారు, అధ్యక్షుడు కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ అన్నదానం అంటే ఆకలితో ఉన్నవారికి ఆకలి తీర్చడం, దీనిని భారతీయ సంస్కృతిలో మహాదానంగా భావిస్తారు, ఆకలిని తీర్చడం వల్ల కలిగే సంతృప్తికి మించిన పుణ్యం లేదని అందుకే అన్నం పరబ్రహ్మ స్వరూపం అంటారు, ఇది కోటి గోవుల దానంతో సమానమైన పుణ్యఫలాన్ని అందిస్తుందని అన్నారు. సేవా కార్యక్రమాలతో ప్రశాంతతను పెంచుతుందని తెలిపారు, ఈ కార్యక్రమంలో కార్యదర్శి సచిన్ అగర్వాల్, జాయింట్ సెక్రటరీ మనోజ్ గుప్తా, కోశాధికారి కుష్ అగర్వాల్, ఈ సి సభ్యులు, సిద్ధార్థ్ పాల్చం, సునీల్ దారాడే, సురేష్ ధవాలే, పక్కా, సతీష్ పిట్టల, రవి,నౌకత్ మురళి, విజయ్ గోయల్, సంజయ్ ధన్నావత్ పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## దానం అనర్హత పిటిషన్‌పై నేడు స్పీకర్ విచారణ

హైదరాబాద్, ఫిబ్రవరి 18: ఎమ్మెల్యేల ఫిరాయింపుల కేసులపై విచారణ కొనసాగిస్తున్న శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్ బుధవారం దానం నాగేందర్ అనర్హత పిటిషన్‌పై విచారణ చేపట్టనున్నారు. ఇదే క్రమంలో కడియం శ్రీహరి సంబంధిత పిటిషన్‌పై ఈ నెల 19న గురువారం విచారణ నిర్వహించనున్నారు. బీఆర్ఎస్ నుంచి అసెంబ్లీకి ఎన్నికైన ఈ ఇద్దరు ఎమ్మెల్యేల శాసనసభ్యత్వాలను రద్దు చేయాలని ఆ పార్టీ ఇప్పటికే స్పీకర్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. బీఆర్ఎస్ పార్టీ తరఫున దాఖలైన పిటిషన్‌లో, పార్టీ తరఫున ఎమ్మెల్యేగా ఎన్నికైన దానం నాగేందర్ అనంతరం లోక్‌సభ ఎన్నికల్లో సికింద్రాబాద్ నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేయడం ద్వారా పార్టీ ఫిరాయించినట్లు స్పష్టమవుతుందని పేర్కొన్నారు. ఇదే అంశాన్ని ప్రధాన ఆధారంగా చూపుతూ ఆయనపై అనర్హత చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కడియం శ్రీహరి వ్యవహారంపైనా బీఆర్ఎస్ స్పీకర్‌కు ఫిర్యాదు చేసింది. అయితే తాము పార్టీ ఫిరాయించలేదని దానం నాగేందర్, కడియం శ్రీహరి ఇద్దరూ తమ వాదనలను అఫిడవిట్ రూపంలో స్పీకర్‌కు సమర్పించారు. ఈ పిటిషన్లపై ఇరుపక్షాల వాదనలు విన్న అనంతరం స్పీకర్ తగిన నిర్ణయం తీసుకునే అవకాశముంది.

# ఘనంగా తెలంగాణ జాతిపిత కె సి ఆర్ జన్మదిన వేడుకలు .





వార్త మిర్రర్ రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 17 : తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ శిల్పి, ప్రజల ఆత్మగౌరవానికి ప్రతీక, తెలంగాణ కోసం అహర్నిశలు పోరాడి ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన తెలంగాణ జాతిపిత కెసిఆర్ అని మీర్పేట్ సర్కిల్ అధ్యక్షులు అర్కల కామేష్ రెడ్డి అన్నారు. మంగళవారం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ జన్మదిన వేడుకల సందర్భంగా సీనియర్ నాయకులు అర్కల భూపాల్ రెడ్డి తో కలిసి జిల్లెలగూడ చెరువు కట్టమీద గల కట్ట మైసమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కెసిఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని అమ్మవారికి 101 కొబ్బరికాయలను కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో కేక్ కట్ చేసి పారిశుద్ధ కార్మికులకు మరియు మహిళలకు చీరలు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు, పేదలకు, గిరిజనలకు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసిన గొప్ప మహానేతగా ప్రజల గుండెల్లో చెదరని ముద్ర వేసుకున్నారన్నారు.పుట్టిన బిడ్డ నుండి వృద్ధాప్య దశ వరకు ప్రతి పేద బిడ్డను కడుపులో పెట్టుకొని కాపాడుకున్న కుటుంబ పెద్దన్న పాత్రను పోషించాడన్నారు.బీడు భూముల్లో సిరులు పండింపజేసేలా కాళేశ్వరం ప్రాజెక్టు కట్టించి కోటి ఎకరాలకు సాగునీరు అందించిన రైతు బిడ్డగా కీర్తించబడ్డారన్నారు.అధికారం పోయినా,కొందరు దొంగలు గులాబీ జెండాతో గెలిచి వెన్నుపోటు పొడిచి మోసం చేసి వెళ్లినా,అధికార పార్టీ నాయకులు ఎన్ని రకాలుగా వేధింపులకు గురిచేస్తూ, వ్యక్తిగతంగా దూషించినా తెలంగాణే ఆశగా,శ్వాసగా బతుకుతున్న రాష్ట్ర ప్రజల గుండె ధైర్యం, ఆయన అనీ కొనియాడారు. మరోసారి కాబోయే ముఖ్యమంత్రి శ్రీ కేసిఆర్ కి దీర్ఘాయుష్షు కలగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటుమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు బొక్క రాజేందర్ రెడ్డి, భూపేష్ గౌడ్, శ్రీను నాయక్, పోరెడ్డి ప్రభాకర్ రెడ్డి, దీప్లాల్ చౌహన్, సునీత, బీరప్ప, అంజయ్య, రమేష్, విజయ్, మోహన్ నాయక్, సాయికుమార్, అనిల్ కుమార్ యాదవ్, రాజ్ కుమార్, ధనలక్ష్మి, రామకృష్ణ, యాదగిరి, జ్ఞానేశ్వర్, హేము నాయక్, జంగారెడ్డి, జంగయ్య గౌడ్, హనుమంతరావు, రామన్, స్వర్ణలత, నిర్మల రెడ్డి, బిందు, భాస్కర్, చరణ్ బసప్ప, భరత్, పూర్ణచందర్ రెడ్డి, సాయికుమార్, సాయి చరణ్, కిషన్ చారి, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

# రాయికల్ లో ఘనంగా కే సి ఆర్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17

తెలంగాణ జాతిపిత,మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కెసిఆర్ ) పుట్టిన రోజు సందర్భంగా మండలంలోని అన్ని గ్రామాలలోని వివిధ దేవాలయాలలో ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వీట్లు పంచి వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. రాయికల్ మండల అండ్ పట్టణ బి.ఆర్.యస్ పార్టీ ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని గాంధీ బొమ్మ వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల, పట్టణ పార్టీ అధ్యక్షులు బర్కం మల్లేష్, ఎలగేటి అనిల్ కుమార్, రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవిందర్, పార్టీ మండల అండ్ పట్టణ కోఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, మండల, పట్టణ ప్రధాన కార్యదర్శిలు రత్నాకర్ రావు , మహేష్ గౌడ్ , మాజీ ప్రజాప్రతి నిధులు, మండల, పట్టణ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రామాజీపేట లో కేసిఆర్ జన్మదిన వేడుకలు



మండలం లోని రామాజీపేట గ్రామ భారతీయ రాష్ట్ర సమితి ఆధ్వర్యంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా గ్రామ అధ్యక్షులు అనుపురం సత్యం గౌడ్ సమక్షంలో పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టారు. ఇట్టి కార్యక్రమంలో బేతి లక్ష్మారెడ్డి, అంబాల రాము, దొంగ భరత్ రెడ్డి, నర్సింగరావు, సంతోష్ రావు, రాజశేఖర్ రావు, రమాపతిరావు, శ్రీనివాసరావు, పెండల ఎర్రయ్య, వేల్పుల నరసయ్య, కాళగిరి నారాయణ, రవీందర్ రావు, చందు, కన్నా, నరేష్ పార్టీ కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# ఘనంగా తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ 72వ జన్మదిన వేడుకలు..

### శేరిలింగంపల్లిలో అత్యంత వైభవంగా నిర్వహణ..



శేరిలింగంపల్లి వార్త మిర్రర్ :

తెలంగాణ జాతిపిత, రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు (కేసీఆర్) 72వ జన్మదినం సందర్భంగా శేరిలింగంపల్లి నియోజకవర్గంలో రవి యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి.బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ నాయకత్వంలో, శేరిలింగంపల్లి నియోజకవర్గ సీనియర్ నాయకుల సమక్షంలో మస్జిద్ బండ కట్ట మైసమ్మ వద్ద ప్రత్యేక వేదికను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కేసీఆర్ 72వ జన్మదినాన్ని పురస్కరించుకుని, మైదానంలో పచ్చిగడ్డిపై భారీ 72 అడుగుల కేసీఆర్ చిత్రాన్ని ప్రతిష్ఠాత్మకంగా ఆవిష్కరించారు. ఈ దృశ్యం కార్యకర్తల్లో ఉత్సాహాన్ని రెట్టింపు చేసింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు హాజరై కేక్ కట్ చేసి కేసీఆర్ కి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. కేసీఆర్ శతాయుష్మాన్ భవతో వందేళ్లు ఆరోగ్యంగా ఉండి తెలంగాణ ప్రజలకు మార్గదర్శకత్వం వహించాలని ఆకాంక్షించారు.ఈ వేడుకల్లో ఈ కార్యక్రమంలో గచ్చిబౌలి మాజీ కార్పొరేటర్ కొమిరిశెట్టి సాయి బాబా, చందానగర్ మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, రోజా, వాలా హరీష్ రావు, మాదాపూర్ డివిజన్ ఇంచార్జీ శ్రీనివాస్ గౌడ్, గోపరాజు శ్రీనివాస్ రావు, శ్రీకాంత్, కొండాపూర్ డివిజన్ ఇంచార్జీ అల్లాఉద్దీన్ పటేల్, కిరణ్, క్రాంతి కిరణ్, సుబ్బరాజు, మల్లారెడ్డి, సంగారెడ్డి, రాంకిషన్ గౌడ్, విజయ్ రెడ్డి, కె.ఎన్. రాములు, కొండాపూర్ డివిజన్ సంతోష్, బీఆర్ఎస్వీ రాజు, నరేందర్, కొండల్ రెడ్డి, శివరాజ్, మజీద్, ముజీబ్, సంతోష్ నాయుడు, ఈశ్వర్ గౌడ్, బాలా గౌడ్, రవిసాగర్, అశోక్ సాగర్, చారి, జైపాల్ రెడ్డి, సంజీవరెడ్డి, తదితరులతో పాటు శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు, మహిళా కార్యకర్తలు, యువ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక కేసీఆర్ తెలంగాణ భవిష్యత్తుకు దిశానిర్దేశం చేసే మహానాయకుడు కేసీఆర్ అని రవియాదవ్ పేర్కొన్నారు.బీఆర్ఎస్ పార్టీ బలోపేతానికి శేరిలింగంపల్లి నియోజకవర్గం పార్టీ శ్రేణుల కృషి ఎల్లప్పుడూ అగ్రగామిగా ఉంటుందని నాయకులు ధీమాను వ్యక్తం చేశారు.

# న్యాయవాదులపై జరుగుతున్న దాడులను తీవ్రంగా ఖండించిన ప్రముఖ న్యాయవాది రంగా ప్రవీణ్ కుమార్ గుప్తా



న్యాయవాది ఖాదర్ హత్యను తీవ్రంగా ఖండించిన న్యాయవాది రంగా ప్రవీణ్

ఎల్బీనగర్ 17 ఫిబ్రవరిన్యాయవాది కాదర్ హత్యను తీవ్రంగా ఖండిస్తు రంగారెడ్డి కోర్టు వద్ద న్యాయవాదులు రంగా ప్రవీణ్ కుమార్, ప్రసాద్, పి. నర్రి స్వామి, నాగ నరసింహ, వనం శ్రీకాంత్, యస్. విజయ మోహన్, పైల్లా అరవిందారెడ్డి తదితర న్యాయవాదులు తీవ్రంగా నిరసన కార్యక్రమాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రముక న్యాయవాది రంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతు మూడు రోజుల క్రితం సోదరి స్వప్న హత్య మరవక ముందే న్యాయ వాది కాదర్ హత్య తో రాష్ట్రంలో పోలీస్, రాజ్యాంగ వ్యవస్థ నిర్వీర్యమై పోయాయని ఆందోళన వ్యక్తం చెసారు. అడ్వకేట్ రక్షణ చట్టం వెంటనే అమలు చెయలని లేని పక్షంలో చలో అసెంబ్లి, కలెక్టరెట్, కమిషనరేట్ లను ముట్టడి కార్యక్రమాలు చేపడతామని రంగా ప్రవీణ్ కుమార్ హెచ్చరించారు. వెంటనే ప్రభుత్వం స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని, లేని పక్షంలో రాష్ట్రవ్యాప్తంగా ఆందోళన కార్యక్రమంలో చేపడతామని ఆయన గుర్తు చేశారు.

# బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు ఘనంగా జన్మదిన వేడుకలు..





వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 17

తెలంగాణ రాష్ట్ర ఉద్యమ రథసారథి, ప్రత్యేక తెలంగాణ రూపు శిల్పి బీఆర్ఎస్ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు 72వ పుట్టినరోజు సందర్భంగా మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆధ్వర్యంలో చౌటుప్పల్ మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలోని కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.అనంతరం చౌటుప్పల ప్రభుత్వ ఆసుపత్రిలో పేషెంట్లకు పండ్లు పంపిణీ చేశారు. తనంతరం మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మాట్లాడుతూ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్ష ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించిన కారణజన్ముడు మన ప్రియతమ నాయకుడు మాజీ సీఎం కల్వకుంట్ల చంద్రశేఖర రావు కి 72వ జన్మదిన శుభాకాంక్షలు. ఆరోగ్యంగా నిండు నూరేళ్లు జీవించాలని మండల బిఆర్ ఎస్ పార్టీ పక్షాన కోరుకుంటున్నాము. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, మల్కాపురం సర్పంచ్ గిర్కంటి నిరంజన్ గౌడ్, సూర్వి మల్లేశం గౌడ్,కౌన్సిలర్లు కోయడ శేఖర్ గౌడ్, ఊదరి యాదయ్య, గద్దం రాజారత్నం, మున్సిపాలిటీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి,మాజీ జడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి,రైతుబంధు సమితి జిల్లా డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్,మండల పార్టీ ఉపాధ్యక్షులు చిన్నం బాలరాజు కురుమ,మెట్టు మహేశ్వర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు అల్మాస్ పేట కృష్ణ,బి ఆర్ఎస్ పార్టీ నాయకులు తూర్పునూరు మల్లేష్ గౌడ్,తాడూరి పరమేష్, సీనియర్ నాయకులు సుర్కంటి శంకర్ రెడ్డి, ఆరుట్ల లింగస్వామి,కానుగు శేఖర్, గంగాదేవి రమేష్, బాబు,శివ,. తదితరులు పాల్గొన్నారు..



### పదవ తరగతిలో శతశాతం ఫలితాలు సాధించాలి...

### సాయంత్రం ప్రత్యేక తరగతులను పరిశీలించిన సర్పంచ్ నీరటి శ్రీనివాస్...

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17

పదవ తరగతి వార్షిక పరీక్షలలో శతశాతం ఫలితాలు సాధించి గ్రామానికి, తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తేవాలని సర్పంచ్ నీరటి శ్రీనివాస్ అన్నారు. సాయంత్రం ప్రత్యేక తరగతులను సర్పంచ్, మాజీ ఎంపిపి, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం పాఠశలకు హాజరు కావాలని చదువుతోనే బంగారు భవిష్యత్తు లభిస్తుందని, పాఠశాలకు, మీకేమైనా అవసరాలు ఉంటే గ్రామ సర్పంచ్ గా అన్ని సౌకర్యాలు కల్పిస్తామని, పదవ వార్షిక పరీక్షలలో మంచి మార్కులు సాధించాలని, పై చదువులు చదివి ఉన్నత ఉద్యోగాలు సాధించాలని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపిపి కాటిపెల్లి గంగారెడ్డి, వార్డు సభ్యులు కొక్కెర రాజేందర్ యాదవ్, మరిపెల్లి శ్రీనివాస్ గౌడ్, పాఠశాల హిందీ ఉపాధ్యాయులు, రికగ్నైజ్డ్ ఉపాధ్యాయ పండిత పరిషత్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## వాసవి సత్రంలో నేడు ప్రత్యేక పూజ కార్యక్రమాలు



కీసర, వార్త మిర్రర్, ఫిబ్రవరి 17 :కీసరగుట్ట శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి పుణ్యక్షేత్రంలో మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా శ్రీ వాసవి ఆర్యవైశ్య నిత్యాన్నదాన సత్రం గౌరవ అధ్యక్షులు చింత బాలయ్య గుప్తా ఆధ్వర్యంలో సత్రం అధ్యక్షులు బెలిదే రమేష్ గుప్త అధ్యక్షతన 13న శుక్రవారం రోజు ఉదయం శ్రీ వాసవి అమ్మ వారి పీఠం పెట్టి ఆ రోజు నుండి ఘనంగా పూజ కార్యక్రమాలు నిర్వహించినట్లు ఉత్సవ కమిటీ చైర్మన్ నంగులూరి సత్యనారాయణ గుప్తా, ఉత్సవ కమిటీ కన్వీనర్ రాయల శ్రవణ్ కుమార్ గుప్తా,కో-కన్వీనర్ సముద్రాల హరినాథ్ గుప్త లు తెలిపారు. దాతల సహకారంతో వచ్చినటువంటి భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశామని,చివరి రోజున బుధవారం రోజున 9.30 గంటలకు కుంకుమ అర్చన, ఒడిబియ్యం, 1పసుపుబొట్ల కార్యక్రమం నిర్వహిస్తున్నమన్నారు. ఆర్యవైశ్య సోదర సోదరీమణులు పాల్గొని విజయవంతం చేసి అమ్మవారి ఆశీస్సులు పొందాలన్నారు.ఆడపడుచులకు మనవి ఎర్ర చీర కట్టుకొని పూజా కార్యక్రమంలో పాల్గొనాలని సూచించారు.



## శ్రీ రాజ రాజేశ్వర నాగలయంలో నేడే హుండీ లెక్కింపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 17

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం కొత్తపేట లో గల శ్రీ రాజ రాజేశ్వర నాగలయం లో మహాశివరాత్రి వేడుకల అనంతరం తేది 18-2-2026 బుధవారం రోజున దేవాలయ మంటపం లో ఉదయం 9 గంటలకు అందరి సమక్షంలో హుండీ లెక్కింపు జరుగునని ఆలయ చైర్మన్, ఆలయ కార్యనిర్వాహన అధికారి ఒక ప్రకటన లో తెలిపారు.రాయికల్ పట్టణం లోరాయికల్ పట్టణం లోని శ్రీ ఆంజనేయస్వామి దేవాలయం లో 18-2-2026 బుధవారం రోజున హుండీ లెక్కింపు జరుగునని కార్యనిర్వాహన అధికారి ఏం. విక్రమ్ ఒక ప్రకటన లో తెలిపారు.



### ఘనంగా తెలంగాణ మాజీ సీఎం చంద్రశేఖర్ రావు జన్మదిన వేడుకలు..

మాదాపూర్ వార్త మిర్రర్ :

మాదాపూర్ డివిజన్ పరిధిలోని అయ్యప్ప సొసైటీ లేబర్ అడ్డా సమీపంలో తెలంగాణ జాతి పిత, అపర భగీరథుడు, తెలంగాణ మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పుట్టినరోజు వేడుకలను మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో అంగ రంగ వైభవంగా, ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా శ్రీనివాస్ గౌడ్ కేక్ కట్ చేసి, అందరికీ మిఠాయిలు పంచి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు, పార్టీ సీనియర్ నాయకులు మరియు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని తమ అభిమానాన్ని చాటుకున్నారు. తమ ప్రియతమ నాయకుడు కేసీఆర్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని మనసారా కోరుకున్నారు. లాంగ్ లీవ్ కేసీఆర్ అంటూ నినాదాలు చేశారు.



### శిల్పారామం లో మహిళా చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ....



హైటెక్ సీటీ వార్త మిర్రర్ :

శిల్పారామం మాదాపూర్ లో శ్రీమతి బెల్లం మాధవి ఆధ్వర్యం లో తెలంగాణ ప్రభుత్వం మహిళా సాధికారత పెంపొందించడానికి తెలంగాణ ఛాంబర్ అఫ్ కామర్స్ అండ్ ఇండ స్ట్రీస్ మరియు సావిత్రి భాయి విమెన్ వెల్ఫేర్ ఫౌండేషన్ ఆధ్వర్యం లో మహిళా పారిశ్రామిక వేత్తల చేనేత హస్తకళ ఉత్పత్తుల మేళ లో మంగళవారం శ్రీమతి ఉష శిష్య బృందం లలిత స్నాగీతం మరియు కూచిపూడి నృత్య ప్రదర్శనాలు ఎంతగానో అలరించాయి.

# బి ఆర్ ఎస్ యువ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు

**జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వెలుగు శిబిరం**

**అనాథ పేద మెడికల్ విద్యార్థికి రెండు లక్షల 40 వేల ఫీజును చెల్లించిన జక్కిడి రఘువీర్ రెడ్డి**




ఎల్బీనగర్ 17 ఫిబ్రవరి తెలంగాణ రాష్ట్ర మాజీ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు జన్మదినాన్ని పురస్కరించుకుని మన్సూరాబాద్ డివిజన్ పరిధిలోని ప్రగతి నగర్ కాలనీలో డివిజన్ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు జక్కిడి రఘువీర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జన్మదిన వేడుకలు మరియు సేవా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా తన జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున డివిజన్ పరిధిలోని ఆదర్శ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనంలో కంటి వెలుగు కార్యక్రమాన్ని జక్కిడి రఘువీర్ రెడ్డి ఏర్పాటు చేశారు. కెసిఆర్ ప్రభుత్వంలో ఎంతో మందికి ఉపయోగపడిన కంటి వెలుగు కార్యక్రమం నేటి కాంగ్రెస్ ప్రభుత్వంలో పూర్తిగా నిర్వీర్యమైందని, అలాంటి గొప్ప కార్యక్రమాన్ని కెసిఆర్ జన్మదినం సందర్భంగా తమ ట్రస్ట్ ద్వారా నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందని రఘువీర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమాన్ని మన్సూరాబాద్ డివిజన్, లెక్చరర్స్ కాలనీ డివిజన్, మరియు జి ఎస్ ఐ డివిజన్‌లలో మొత్తం 6000 మంది ప్రజలకు (ప్రతి డివిజన్‌కు 2000 మంది చొప్పున) నిర్వహించనున్నట్లు ప్రకటించారు. కెసిఆర్ పుట్టిన రోజు సందర్భంగా కేక్ కట్ చేసి, సంబరాలు నిర్వహించి, కార్యక్రమానికి విచ్చేసిన నాయకులు, కార్యకర్తలు మరియు ప్రజలకు విందు భోజనాలు ఏర్పాటు చేశారు. అనాథ విద్యార్థి గృహంలో ఉంటూ ఉన్నత చదువులు అభ్యసిస్తున్న అనాథ విద్యార్థులకు తన జక్కిడి చారిటబుల్ ట్రస్ట్ తరపున ఫీజులను స్పాన్సర్ చేస్తానని ఇచ్చిన మాట ప్రకారం, వైద్య, విద్యను




అభ్యసిస్తున్న ఒక అనాథ విద్యార్థికి మొత్తం రూ. 2,40,000/- ఫీజును భరిస్తున్నట్లు రఘువీర్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా మూడవ సంవత్సర ఫీజుగా రూ. 40,000/- చెక్కును కెసిఆర్ జన్మదినం సందర్భంగా అందజేశారు. విద్యార్థి ఉన్నత విద్యలో రాణించి సమాజానికి ఉపయోగ పడే వ్యక్తిగా ఎదగాలని ఆకాంక్షించారు. అదేవిధంగా ఆదర్శ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ భవనానికి ఎయిర్ కండిషనర్ (ఏసీ) అవసరం ఉన్నదని సభ్యులు కోరగా వారి అభ్యర్థనను స్వీకరించి భవనానికి ఏసీ ని అందజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ మాజీ కార్పొరేటర్ కొప్పుల విఠల్ రెడ్డి, డివిజన్ బి ఆర్ ఎస్ అధ్యక్షులు జక్కిడి మల్లా రెడ్డి, మాజీ అధ్యక్షులు పోచబోయిన జగదీశ్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ నర్రి వెంకన్న, ఆదర్శ సీనియర్ సిటిజెన్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు కృష్ణా రెడ్డి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణ, అసోసియేషన్ కార్యవర్గం, పార్టీ సీనియర్ నాయకులు, నాయకులు, కార్యకర్తలు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మలక్ పేట యశోద ఆసుపత్రి బృందం అరుదైన చికిత్స

**లివింగ్ రిలేటెడ్ కిడ్నీ ట్రాన్స్పరెంట్ చేసి ప్రాణాలు కాపాడిన వైద్యులు**





దేవరకొండ ఫిబ్రవరి 17 వార్త మిర్రర్::అరుదైన ఆపరేషన్ చేసి యువకుడిని కాపాడిన మలక్పేట యశోద ఆసుపత్రి వైద్య బృందం దేవరకొండ లో మంగళవారం పత్రిక విలేకరులతో మాట్లాడారునల్లగొండ జిల్లా పెద్ద అడిచర్లపల్లి మండలం కి చెందిన 30 ఏళ్ల యువకుడు గత సంవత్సరం యశోద హాస్పిటల్, మలక్ పేట కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్స కోసం చేరాడు. దీర్ఘకాలిక మూత్రపిండా వ్యాధితో బాధపడుతున్న ఆయనకు పూర్తి వైద్య పరీక్షలు ల్యాబ్ పరిశీలకులు డోనర్ అనుకూలత పరీక్షలు నిర్వహించి అనంతరం తల్లి డొనర్గా ఏ బి ఓ కంపాటబుల్ లివింగ్ రిలేటెడ్ రీనల్ ట్రాన్స్ప్లంట్ చేయాలని వైద్యులు నిర్వహించారు. గత సంవత్సరం డిసెంబర్ నెల 31 న జనరల్ అనస్థీయ కింద కిడ్నీ మార్పిడి శాస్త్ర చికిత్సలు డాక్టర్ సూర్యప్రకాశ్ నేతృత్వంలో డాక్టర్ డి కాశినాదం డాక్టర్ యశస్వి రెడ్డి బృందం విజయవంతంగా నిర్వహించింది. యశోద ఆసుపత్రి యజమాన్యం స్పందన ఈ కేసు ద్వారా ఆఖరి దశకు చేరుకున్న కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న యువ రోగుల్లో లీవింగ్ రిలేటెడ్ రీనల్



ట్రాన్స్పరెంట్ వంటి అత్యంత క్లిష్టమైన శాస్త్ర చికిత్సలను సమర్థవంతంగా నిర్వహించడంలో యశోద ఆసుపత్రి హాస్పిటల్కు ఉన్న ఉన్నత స్థాయి వైద్య నైపుణ్యం మరోసారి స్పష్టమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చేతన్ వీరమోని, డాక్టర్ యశ్వస్విని రెడ్డి,యశోద ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం బాలపెల్లి లో ఘనంగా రథోత్సవం

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఫిబ్రవరి 17

జగిత్యాల జిల్లా, జగిత్యాల మండలంలోని బాలపెల్లి గ్రామంలో ఉన్న శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం లో రాజ రాజేశ్వర స్వామి రథోత్సవం భక్తుల నడుమ అత్యంత వైభవంగా జరిగింది. ఈ పవిత్ర కార్యక్రమం ఆలయ అర్చకులు శశాంక్ ఆధ్వర్యంలో సంప్రదాయబద్ధంగా నిర్వహించబడింది. ఉదయం నుంచే ఆలయం వద్ద భక్తుల సందడి నెలకొనగా, గ్రామంతో పాటు పరిసర ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. రథోత్సవానికి ముందుగా స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అలంకార సేవలు ఘనంగా నిర్వహించారు. వేదమంత్రోచ్చారణల మధ్య స్వామివారిని రథంపై ప్రతిష్టించి, పుష్పాలంకరణతో అద్భుతంగా సజ్జీకరించారు. అనంతరం ఆలయ ప్రాంగణం ఊరేగింపుగా సాగింది. భక్తులు “ఓం నమః శివాయ” నినాదాలతో స్వామివారి నామస్మరణ చేస్తూ రథాన్ని లాగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ రథోత్సవం సందర్భంగా భక్తులు మొక్కులు తీర్చుకున్నారు. కొందరు భక్తులు దీపాలు వెలిగించి, మరికొందరు అభిషేక ద్రవ్యాలు సమర్పిస్తూ తమ భక్తి భావాన్ని వ్యక్తం చేశారు. మహిళలు సంప్రదాయ వేషధారణలో పాల్గొని, పిల్లలు ఉత్సాహంగా నినాదాలు చేస్తూ ఉత్సవానికి మరింత శోభ చేకూర్చారు. గ్రామ యువత స్వచ్ఛందంగా ముందుకొచ్చి క్రమశిక్షణతో ఏర్పాట్లలో సహకరించారు. ఆలయ అర్చకులు శశాంక్ మాట్లాడుతూ, రాజ రాజేశ్వర స్వామి రథోత్సవం భక్తుల ఐక్యతను ప్రతిబింబించే మహోత్స వమని తెలిపారు. శైవ సంప్రదాయానికి అనుగుణంగా ఈ ఉత్సవం నిర్వహించ బడటం వల్ల గ్రామంలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొనిందన్నారు. స్వామివారి అనుగ్రహంతో అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ప్రార్థించారు. ఉత్సవ ఏర్పాట్లలో గ్రామ పెద్దలు, ఆలయ కమిటీ సభ్యులు, దాతలు కీలక పాత్ర పోషించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా త్రాగునీరు, ప్రసాదం, భద్రతా చర్యలు చేపట్టారు. రథోత్సవం ముగిసిన అనంతరం మహా ప్రసాద వితరణ నిర్వహించి, భక్తులందరూ స్వామివారి ఆశీస్సులు పొందారు. మొత్తానికి, బాలపెల్లి గ్రామంలోని శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం లో జరిగిన రాజ రాజేశ్వర స్వామి రథోత్సవం భక్తి, సంప్రదాయం, ఐక్యతకు ప్రతీకగా నిలిచి, గ్రామ ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా ముద్ర వేసింది.



# స్ఫూర్తిదాయకంగా అమావాస్య అన్నదానం

నాగారం, వార్త మిర్రర్, ఫిబ్రవరి 17 : నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ప్రతి నెల అమావాస్య రోజును పురస్కరించుకొని నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమం ఎంతో స్ఫూర్తిదాయకమని పలువురు ప్రశంసిస్తున్నారు. ఎస్వి నగర్ ప్రధాన రహదారిపై ప్రతి నెల అమావాస్య రోజు నిర్వహించే అన్నదాన కార్యక్రమం మంగళవారం ఘనంగా జరిగింది. వేలాదిమంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. నాగారం మున్సిపాలిటీ పరిధిలోని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమం స్థానికులకు స్ఫూర్తిదాయకంగా నిలిచింది. ఉదయం వాసవి మాత అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం బ్రాహ్మణులకు సాహిత్యం తో పాటు నగదు నిర్వాహకులు అందజేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాదాన్ని ప్రారంభించారు. సమాజ సేవే లక్ష్యంగా ఇలాంటి కార్యక్రమాలు కొనసాగడం అభినందనీయమని స్థానికులు కొనియాడారు. గత 15 నెలలుగా క్రమం తప్పకుండా ప్రతి అమావాస్యకి చేపడుతున్న అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది అన్న ప్రసాదం స్వీకరిస్తున్నారని నిర్వాహకులు తెలిపారు. ఆర్యవైశ్య సోదరులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి ప్రతి నెల అమావాస్య అన్నదాన కార్యక్రమానికి విరాళాలు



అందజేస్తున్నారని వారికి నిర్వాహకులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## కాప్రా లో ఘనంగా కేసీఆర్ జన్మదిన వేడుకలు



కాప్రా, వార్త మిర్రర్, ఫిబ్రవరి 17 :తెలంగాణ రాష్ట్ర సమితి అధినేత, రాష్ట్ర ప్రదాత, తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదినం పురస్కరించుకుని మంగళవారం రాధికా చౌరస్తాలో కేసీఆర్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కెసిఆర్ చిత్రపటం వద్ద కేకు కట్ చేసి జన్మదిన వేడుకలను ఘనంగా జరిపారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ ఏఎస్ రావునగర్ డివిజన్ తాజా మాజీ కార్పొరేటర్ సింగిరెడ్డి శిరీష సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర సాధనలో కేసీఆర్ పాత్ర అపూర్వమని, రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో నడిపించిన దూరదృష్టి నాయకుడని కొనియాడారు. సంక్షేమ పథకాల ద్వారా పేద ప్రజలకు అండగా నిలిచిన మహానేత అని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఆయన నాయకత్వంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షిస్తూ జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కొత్త రామారావు, పార్టీ సీనియర్ నాయకులు బండారి నీలం రెడ్డి, పార్టీ డివిజన్ అధ్యక్షులు కాసం మహిపాల్ రెడ్డి, పెద్దాపురం కుమారస్వామి, స్థానిక నాయకులు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వినాయక నగర్ లో ఘనంగా మాజీ సి ఎం కే సి ఆర్ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్, మల్కాజిగిరి :తెలంగాణ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి, బి ఆర్ ఎస్ అదినేత కే సి ఆర్ జన్మదినం సందర్భంగా వినాయక నగర్ కు చెందిన బి ఆర్ ఎస్ యువజన నాయకులు మహేష్ గౌడ్,అశోక్ ఆధ్వర్యంలో వినాయక నగర్ లో కే సి ఆర్ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్ చేసి తమ అభిమాన నాయకుడికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పాలన తో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. తిరిగి కే సి ఆర్ ముఖ్య మంత్రి కావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోమచ్చేందర్‌యాదవ్,మదన్, రవి,రామ్, సాయి,మహేష్, నవీన్ శివ పాల్గొన్నారు.



## మైనంపల్లి గ్రామంలో అధికారుల పర్యటన

దేవరకొండ ఫిబ్రవరి 17 వార్త మిర్రర్::దేవరకొండ మండలంమైనంపల్లి గ్రామంలో ఇటీవల గ్రూప్ 1 అధికారులుగా ఎంపికైన శ్రేయ. మున్సిపల్ కమిషనర్సంగీత డిఎస్పీసాయి తేజ డిఎస్పీవెంకటరమణ డిప్యూటీ కలెక్టర్మహమ్మద్ విలయథ్ అలీడిప్యూటీ కలెక్టర్ గార్లు రెండు రోజుల క్షేత్ర స్థాయి పర్యటనకు మైనంపల్లి వచ్చారు వీరికి స్థానిక సర్పంచ్ కొర్ర రాంసింగ్ నాయక్ స్వాగతం పలికారు. అనంతరం గ్రామంలో పాఠశాలను. అంగన్వాడీ కేంద్రం. రేషన్ షాప్. పల్లె దవాఖాన లను ఈకార్యక్రమంలో ఎంపీడీఓ పార్వతి. ఎంపీఓ సాగర్ ఉప సర్పంచ్ లాలూ. పంచాయతీ కార్యదర్శి అంబెద్కర్. వార్డు సభ్యులు నాగరాజు. కిషన్. సంతోష వెంకట్. దాసు నాయక్. వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## సిబ్బంది అయిదుగురు వచ్చేది ఒక్కరు

## డిండి మత్స్య శాఖ కార్యాలయంలో సిబ్బంది నిర్లక్ష్యం

**11వ వార్డు సభ్యుడు అమృత్ ముదిరాజ్ ప్రకటన**



డిండి (గుండ్లపల్లి) ఫిబ్రవరి 17 వార్త మిర్రర్:

డిండి మండల కేంద్రంలోని మత్స్య శాఖ కార్యాలయంలో ఐదుగురు సిబ్బంది పోస్టులు ఉన్నప్పటికీ, ప్రస్తుతం ఒక్కరే రెగ్యులర్‌గా విధులకు హాజరవడం చాలా బాధాకరమని 11వ వార్డు సభ్యుడు అమృత్ ముదిరాజ్ తెలిపారు. సిబ్బంది పోస్టులు ఉన్నప్పటికీ విధులకు రాకపోవడం వల్ల మత్స్యకారులకు అందాల్సిన సేవలు, పథకాల అమలు, సర్టిఫికెట్లు మరియు ఇతర పరిపాలనా పనులు ఆలస్యం అవుతున్నాయని ఆయన పేర్కొన్నారు. దీనివల్ల మత్స్యకారులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కాంట్రాక్టు సిబ్బంది సైతం ఖీణూ అందదండలతో గైర్హాజరు అవుతు 2 నెల్లలకు ఒక్కసారి కూడా హాజరు కాకపోవడం గమనార్హం. కాబట్టి సంబంధిత ఉన్నతాధికారులు వెంటనే స్పందించి విధులకు హాజరు కాకుండా నిర్లక్ష్యం చేస్తున్న సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అలాగే కార్యాలయం సక్రమంగా పనిచేసేలా తక్షణ చర్యలు చేపట్టాలని అమృత్ ముదిరాజ్ డిమాండ్ చేశారు.



## మృతిచెందిన రాములు కుటుంబానికి ఆర్థిక సాయం.....

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన షాబాద్ మండల ఆంధ్రప్రభ రిపోర్టర్ కడుమూరి రాములు కు షాబాద్ మండల కేంద్రంలోని ఒక ఫంక్షన్ హాల్ లో సంతాప సభ ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సభకు జిల్లా అధ్యక్షులు సలీమ్ పాషా,జిల్లా గ్రంథాలయ శాఖ చైర్మన్ మధుసూదన్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి భీమ్ భరత్, బీ ఆర్ ఎస్ నాయకులు ఆంజనేయులు, హోప్ ఫౌండేషన్ అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ లు హాజరయ్యారు. టీయూడబ్ల్యూజే ఐజేయు షాబాద్ మండల శాఖ ఆధ్వర్యంలో రాములు కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు. అలాగే ఆంధ్రప్రభ యాజమాన్యం మరియు నాయకులు అందరు కలిసి రాములు కుటుంబానికి 8 లక్షల ఆర్థిక సహాయాన్ని అందజేసి ఆ కుటుంబానికి ఆసరాగా నిలిచారు. రాములు సతీమణి అలివేలు, కుమారులు వంశీ కృష్ణ, సాయికృష్ణ లకు నగదు అందించారు. ఈ సందర్భంగా షాబాద్ మండల జర్నలిస్టులకు జిల్లా అధ్యక్షులు సలీమ్ అభినందనలు తెలిపారు. పని వత్తిడి మూలంగా ఎవరు కూడా ఆరోగ్యాలను నిర్లక్ష్యం చేయవద్దని, జిల్లా లోని జర్నలిస్ట్ లకు వైద్య శిబిరాలు నిర్వహించి పలు రకాల పరిక్షలు చేయిస్తున్నట్లు తెలిపారు. చేవెళ్ల లో కూడా త్వరలో వైద్య శిభిరాన్ని నిర్వహిస్తామన్నారు. ప్రభుత్వం వెంటనే కార్పొరేట్ అస్పత్రుల్లో జర్నలిస్ట్ లకు ఉచిత వైద్యాన్ని అందించి ప్రాణాలు కాపాడాలన్నారు. మీడియా అకాడమీ ద్వారా కూడా రాములు కుటుంబానికి లక్ష రూపాయల సహాయం అందించటానికి కృషి చేస్తామన్నారు.

## బిఆర్ఎస్వి ఆధ్వర్యంలో కెసిఆర్ జన్మదిన వేడుక లు



వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 17

చౌటుప్పల్ మున్సిపాలిటీ బి ఆర్ఎస్ ఎస్ వి ఆధ్వర్యంలో తెలంగాణ జాతిపిత తెలంగాణ రాష్ట్ర తొలి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు జన్మదిన సందర్భంగా చౌటుప్పల్ జడ్.పి.హెచ్.ఎస్ స్కూల్ ల్లో కేక్ కట్ చేసి జరిగింది. తనంతరం విద్యార్థులకు పండ్లు పంపిణీ చేయడం జరిగినది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల నాయకులు గంగాదేవి శివ, చౌటుప్పల్ మున్సిపల్ బిఆర్ఎస్వి నాయకులు ఊదరి రాకేష్,నాయకులు గట్టు హరిసుందర్, చౌటుప్పల్ మున్సిపల్ నాయకులు ఎండి అంతు మీసాల సుమంత్,సలహాద్రి చరణ్, గంజి మానిక్, తదితరులు పాల్గొన్నారు...



## బిసి ఐక్య వేదిక అధ్యక్షుడు భేరి

## రామచందర్ యాదవ్ కి వివాహ వార్షికోత్సవ వేడుకలు..

**ప్రముఖుల, శుభాకాంక్షలు,అభినందనల వెల్లువ..**

శేరిలింగంపల్లి వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరీ రామచంద్ర యాదవ్ దంపతుల పెళ్లిరోజు సందర్భంగా వారికి హార్దిక శుభాకాంక్షలు తెలియజేసిన తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక ఆర్గనైన్ సెక్రెటరీ హరికృష్ణ చారి బృందం. తెలంగాణ రాష్ట్ర బీసీ ఐక్యవేదిక అధ్యక్షులు బేరి రామచంద్ర యాదవ్ దంపతుల వివాహ శుభ దిన సందర్భంగా తెలంగాణ రాష్ట్ర బీసీ వేదిక ఆర్గనైజింగ్ సెక్రెటరీ హరికృష్ణ చారి తన మిత్రులతో సహా వెళ్లి బేరి రామచంద్ర యాదవ్ ని శాలువాతో పూల దండలతో సత్కరించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో సుఖ సంతోషంగా పిల్లాపాపలతో కుటుంబ సమేతంగా శుభంగా లాభంగా సంతోషంగా జీవితం గడపాలని భగవంతుని ప్రార్థిస్తూ కలవడం జరిగింది వివాహం రోజు శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో హరికృష్ణ చారి తో పాటు మనోజ్ కుమార్ రాధాకృష్ణ, గోపికృష్ణ, భాను ప్రకాష్, మిగతా మిత్రులు పాల్గొని పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.